# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి



### కలెక్టర్ దాసరి హరి చందన

*నల్లగొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని చెప్పారు. ఒకసారి వచ్చిన దరఖాస్తు మళ్లీ రాకుండా చూసుకోవాలి, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం ప్రజావాణిలో 50 మంది దరఖాస్తు దారులు వారి దరఖాస్తులను సమర్పించారు.

# నేడే బిఆర్ఎస్ బహిరంగ సభ

### బిఆర్ఎస్ పోరాటంతోనే అసెంబ్లీ తీర్మానం

### కాంగ్రెస్ నేతల అవివేకంతోనే కృష్ణా పై హక్కుని కోల్పోయాం



*నల్లగొండ జిల్లా బ్యూరో*

కాంగ్రెస్ ప్రభుత్వం చేత గానితనం వల్లనే కృష్ణానది ప్రాజెక్టు హక్కులను కోల్పోయామని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల సాగునీటి హక్కులను కాపాడుకునేందుకే మంగళవారం నల్లగొండలో ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలతో కలిసి బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపించారు. సీఎం గా కేసీఆర్ ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపి పోలీసులు వస్తే వారిని తరిమామన్నారు. కృష్ణా జలాల హక్కులను కేఆర్ఎంబి కి అప్పజెప్పడాన్ని ఏపీ ప్రభుత్వం ఒప్పుకున్నా అప్పటి బిఆర్ఎస్ సర్కారు ఒప్పుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు తెలంగాణ ద్రోహులుగా మారారని కేంద్రంపై పోరాడాల్సింది పోయి కాంగ్రెస్ నేతలు మాపై ఎదురుదాడి చేయడం దురదృష్ట కరం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కృష్ణా నది ప్రాజెక్టులు మా కంట్రోల్ లోనే ఉన్నాయని పేర్కొన్నారు. కృష్ణా జలాల హక్కులపై బిఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబికి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి నీటికోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. నల్లగొండ సభలో నిర్వహించే బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తారన్నారు. సభా స్థలాన్ని పరిశీలించినవారిలో జిల్లా అధ్యక్షులు ఆర్ రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్, సిహెచ్ లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నిరంజన్ వలి, రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, మాలె శరణ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

### పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్లగొండ జిల్లా బ్యూరో*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదు దారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లొ పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పారిశుద్ధ్యం పక్కాగా జరగాలి

### ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

### అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

చివ్వెంల, మేజర్‌న్యూస్ః జిల్లాలో పారిశుద్ధ్య పనులకు ఎక్కువ పాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్ర్యమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా చూడాలని అలాగే హరిత హారంలో నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రభలకుండా వైద్యాదికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూసమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు వచ్చాయని అలాగే ఇతర శాఖల కు సంబంధించి 26 దరఖాస్తులు మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ రామారావు నాయక్, డిఈఓ అశోక్, డిడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డిటిడిఓ శంకర్ వివిధ శాఖల అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.



# మొబైల్ రైతు బజార్ సేవలను ప్రారంబించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి




భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ఃనాబార్డ్,ఉద్యాన వన శాఖ సంయుక్తంగా భువనగిరి రైతు ఉధ్యాన వన ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు మొబైల్ రైతు బజార్ సేవలను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి చేతుల మీదగా ప్రారంబించారు.ఈ సంద ర్భంగా వారు మాటలాడుతు రైతులు మధ్య ధళారు లు లేకుండ నేరుగా తాము పండించిన పంటలను వినియోగదారులకు అమ్ముకొవచ్చునని తెల్పారు. రైతులను బాగస్వాములను చేసి మొబైల్ బజార్ సేవలను విస్తరింప చేయాలని అధికారులను కోరారు. ఆనంతరం ఆదనపు స్వయంగా కురగాయా లను కొనుగొలు చేసారు.వీరితో పాటు ఉద్యోగులు కురగాలయాలను, ఆకు కూరలను కొనుగొలు గొలు చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి సిఎచ్.క్రిష్ణా రెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అన్నపూర్ణ,జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి,మొబైల్ రైతు బజార్ ప్రతినిధులు పాల్గోన్నారు.

## ప్రదాని మోడీ ప్రజా వ్యతిరేఖ పాలనను వ్యతిరేఖించండి

– కొండమడుగు నర్సింహ్మా


వివరాలు 8లో

సూర్య



# హాలియా నూతన సిఐగా రాఘవరావు



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా హాలియా మండలంలో సోమవారం హాలియా నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన రాఘవరావు. ఆయన మాట్లాడుతూ హాలియా నిర్మనూర్ త్రిపురారం మండలాలలో శాంతి భద్రతలను కాపాడేందుకు నా సాయి శక్తుల కృషి చేస్తానని చట్టానికి వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే ఎంతటి వారినైనా కఠినంగాశిక్షిస్తానని అన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలని కోరినారు.

### చిన్నపిల్లలకు రేచీకటి రాకుండా

# విటమిన్-ఏ ద్రావణాన్ని త్రాగించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : చిన్నపిల్లలకు రేచీకటి రాకుండా విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి వారిని రేచీకటి బారి నుండి కాపాడాలని ఏఎన్ఎం పుష్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో చిన్నపిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని త్రాగించి మాట్లాడారు. ఈ ద్రావణాన్ని 9 నెలల నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలకు త్రాగించవచ్చని 9 నెలల నుండి 12 నెలల వరకు 1 ఎం ఎల్, 1 సంవత్సరము నుండి 5 సంవత్సరాల వరకు 2 ఎంఎల్ ద్రావణాన్ని త్రాగించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల రాజేశ్వరి, దేవి రెడ్డి రేణుక, సంతోష,రహిమ, నాగలక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని 1వ, 4వ అంగన్‌వాడి కేంద్రాలలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించామని అంగన్‌వాడి సూపర్వైజర్లు మంజులత, పద్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందజేసే పౌష్టికాహారాన్ని బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి,రహిమ, రఫియా, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నడిగూడేం ఎస్.ఐగా భాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల ఎస్ఐ గా అజయ్ కుమార్ సోమవారం భాధ్యతల ఉ స్వీకరించారు.ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఏడుకొండలు ఇటీవల బదిలీ పై తుంగతూర్తి బదిలీ కాగా ఏర్పడ్డ ఖాళీలో నల్గొండ స్పెషల్ బ్రాంచ్ లో పని చేస్తున్న



ఆయన నడిగూడేం కు బదిలీ ఉత్తర్వులు పొందారు.ఈ సంధర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ మండలం లో అందరి సహకారం తో శాంతి భధ్రతల పరి రక్షణ కు కృషి చేస్తానన్నారు.నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కు ఏఎస్ఐ జగన్నాధం,హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, పోలీస్ సిబ్బంది ప్రసాద్,నరేష్,రామారావు లు అభినందనలు తెలిపారు.

# దివ్యఖురాన్‌ను 12 గంటల్లో కంఠస్తం చేసిన బాలుడు అబ్దుల్ రఖీబ్





కోదాడ, మేజర్‌న్యూస్ : దివ్యఖురాన్‌ను 12 గంటల్లో కంఠస్తం చేసిన బాలుడు అబ్దుల్ రఖీబ్ అబ్బురపరచాడు. దుర్గాపురం మదర్సాలో మత బోధకులు మౌలానా హమీద్ ఖాస్మి తదితరుల సమక్షంలో దివ్యఖురాన్‌ను అబ్దుల్ రఖీబ్ చూడకుండా చదివాడు. దీనితో మత బోధకులు అభినందించారు. తమ మదర్సాలో పేద విద్యార్థులకు ఉర్దూ, ఇంగ్లీషులో విద్యా బోధన చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థి తండ్రి అబ్దుల్ రహీం సూర్యాపేటకు చెందిన లారీ డ్రైవర్ అని తెలిపాడు. ఇస్లాం మతస్తులు మౌలానా హమీద్ ఖాస్మీ, మౌలానా అబ్దుల్ రహమాన్ సాహిబ్, అతహర్ ఖాస్మి, అబ్దుల్ రహీమ్, అతహర్ అలీ, అతహర్ ఖాస్మి హాఫీజ్ అబ్దుల్ రహ్మాన్ హాఫీజ్ అబ్దుల్ హై హాఫీజ్, అబ్దుల్ ఖదీర్, అన్వర్ సైపుల్లా, మదర్సా సిబ్బంది పాల్గొన్నారు.

# కిట్స్ విద్యార్థినులకు కరాటేలో బంగారు పతకాలు





కోదాడ, మేజర్ న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. వరంగల్‌లో జరిగిన పోటీల్లో కిట్స్ విద్యార్థినులు శైలజ, అఖిల, ధృతి, ప్రణీత, పావనిలు బహుమతులు సాధించినట్లు ట్రైనర్ మాధవీ లత వివరించారు. విజేతలను కళాశాల అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ పి గాంధీ, ఏఓ కృష్ణారావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి





కోదాడ, మేజర్ న్యూస్ : కాపుగల్లు గ్రామంలో 7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 5లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడు తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి, వెంకటాచారి, ముత్తవరపు వీరయ్య, మురళి, కార్యదర్శి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# పందిరి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్యాణి డెంటల్ క్లీనిక్, ఖమ్మం శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యంతో హుజూర్ నగర్ రోడ్డులో నిర్వహించిన ఉచిత కంటి, దంత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పందిరి ఫౌండేషన్ అధ్యక్షుడు పందిరి నాగిరెడ్డి, వైద్యులు సుబ్బారావు, రామారావులు ప్రారంభించారు. పలువురు వక్తలు హాజరై పందిరి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. రోగులకు ఉచితంగా పరీక్షలు, స్కానింగ్‌లు చేసి మందులు అందజేశారు. వైద్యులు కళ్యాణి అంబరీష్, శరత్ కుమార్, ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారుడు సేకు శ్రీనివాసరావు, వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, మేకల వెంకట్రావు, పి రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

# గ్రూప్ 4 ఫలితాల్లో మోత్కూర్ వాసికి మొదటి ర్యాంకు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పట్టణానికి చెందిన గుర్రం మోహన్ రెడ్డి కుమారుడు గుర్రం సాయికృష్ణా రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో 210.340 మార్కులు సాధించి జిల్లా మొదటి ర్యాంక్ తో పాటు స్టేట్ 20 వ ర్యాంకు సాధించాడు. సాయికృష్ణ అనురాగ్ యూనివర్సిటీ లో ఈ సి ఈ లో బీటెక పూర్తి చేశాడు. అనంతరం సాఫ్ట్ వేర్ ఉద్యోగం మాని గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. గత ఏడాది జరిగిన గ్రూప్ 1 పరీక్షలో మెయిన్స్ ఎంపికయ్యాడు. తదుపరి పరీక్ష రద్దయింది. ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతంగానే ప్రిపేరవుతున్నట్లు, గ్రూప్ 1 సాధించడమే లక్ష్యంగా చదువుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయికృష్ణను పలువురు అభినందించారు.

# రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఒంగోలు నుండి ఉప్పులోడుతో వస్తున్న లారీ నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం చిన్నాఅడిశర్లపల్లి గ్రామ శివారులోని 167 జాతీయ రహదారిపై హోటల్ వద్ద హైదరాబాద్ వెళుతున్న లారీ పక్క ఆపి లారీ క్లీనర్ రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నకు చెందిన పుదుచ్చేరి మురళి అను వ్యక్తి చాయి త్రాగుటకు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో సాగర్ వైపు నుండి వస్తున్న కారు డ్రైవర్ తన కారును అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక వ్యక్తిని ఢీకొట్టింది. మృతుడికి తలకు ఎడమ చేయికి ఇతర భాగాలు తీవ్రత గాయలై అక్కడికక్కడే చనిపోయినాడు. ఫిర్యాది అయిన తన భార్య పుదుచ్చేరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తితెలిపారు.

# ట్రాక్టర్, ఆవు, నాగళ్లకు పూజలు నిర్వహించిన పాశం భాస్కర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ చాహర్ ఆద్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లో బిజెపి జాతీయ పరిక్రమ యాత్రను జేపి నడ్డచే సోమవారం ప్రారంబించినారు.అందులో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణంలో ప్రారంబించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్ల పవన్ కుమార్, జిల్లా బిజెపి ఆద్యక్షులు పాశం భాస్కర్ మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గోన్ని ట్రాక్టర్,ఆవు,నాగళ్లకు పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాటలాడుతు కేంద్రంలోని నరేంద్రమోడీ రైతులకు సబ్సీడిపై పంటలకు నిధులను కేటాయించడం జరుగుతుందని తెల్పారు.ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ప్రతి ఊరిలో ప్రతి రైతుకు పోలం బాట పట్టాలని రైతులకు కేంద్రం ఇస్తున్న రాయితీలను వివరించాలని కోరారు.ఈ కార్యక్రమములో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పట్నం శ్రీను,చిక్క కృష్ణ,ఉడుత భాస్కర్,కోటి రమేష్,కృష్ణచారి,రామకృష్ణ,సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యవర్గ సమావేశంను జయప్రదం చేయండి

## – ఇటుకల

భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 13వ తేదిన హైద్రాబాద్‌లోని మినీలియం గార్డెన్‌లో



జరుగుతున్న ఎంఆర్‌పిఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నారని,ఈ సమావేశంనకు మంద కృష్ణమాదిగా మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా అందరు తరలి వచ్చి సమావేశంను విజయవంతం చేయాలని కోరారు ఇటుకల దేవేందర్ మాదిగ.ఈ కార్యక్రమములో దుబ్బ రామకృష్ణ మాదిగ,జిల్లా అధ్యక్షులు కోళ్ల జహంగీర్,రామచందర్,మహేందర్,ఉపేందర్ పాల్గోన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః మండలంలోని ఆకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వపరిపాలన దితోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్ గా కె. కావేరి, డిఈఓ గా జి. పూజ, హెచ్ఎం గా కె. మోర్సిరాణి వ్యవహరించగా పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికీ బహుతములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు మశం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకటకృష్ణారెడ్డి, శేఖర్, రవికుమార్, అజీజ్‌అహ్మద్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

**అడవిదేవులపల్లి :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



అడవిదేవులపల్లి లో సోమవారం విద్యార్తులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు భోదించారు. ప్రధానోపాధ్యయులుగా కేశబోయిన రూప, విద్యాశాఖ మంత్రిగా సిహెచ్ రేఖ, గణిత ఉపాధ్యాయులుగా సన్నాయిల వేణు ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ టి. శివాజి, ఎడ్యుకేషన్ సెక్రటరీ బి. జ్యోతిరాజ్, కలెక్టర్ గా ఎస్. రాధిక, జాయింట్ కలెక్టర్‌గా ఆర్. వాసు, ఆర్జెడి గా కే. జాషువా, డిఈఓగా పి. శావాని, డిప్యూటి డిఈఓ గా కృష్ణవేణి, ఎండిగా అక్షయ, ఎమ్మార్వోగా డి. అశ్విని, ఎంఈఓ గా ఆర్. అన్నపూర్ణ, వైద్యాధికారులుగా అఖిల, చంద్రిక, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గా వ్యవహరించి విద్యార్థులకు పాఠ్యాంశాలు భోదించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం చాలా తక్కువ సమయంలో చక్కగా, క్రమశిక్షణ తో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కవిత, నీల్యా, అంకిరెడ్డి, ప్రవీణ, సురేష్ కుమార్, మునేశ్వరి, శోభ, పార్వతి, వాజిద్ అలీ, చంద్రక ళ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించాలని

# ఎంపీడీఓకి వినతి పత్రం అందజేసిన సీనియర్ మెట్లు

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః చింతలపాలెం మండలంలో ఉన్న 16 గ్రాపంచాయితీలలో కేవలం నాలుగు గ్రాపంచాయితీల కే ఫీల్డ్ అసిస్టెంట్లుగా నిధులు నిర్వహిస్తున్నారు. మిగతా 12 గ్రామ పంచాయితీలలో గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి వేతనం లేకుండా సీనియర్ మేట్లు పని చేస్తున్నారని



ఈ 12 గ్రామ పంచాయితీలలో ప్రస్తుతం పని చేస్తున్నటువంటి సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రభుత్వం నుండి ఆర్డర్ వస్తే నియమించవలసిందిగా ఎంపీడీవో, ఏపి ఓ తో పాటు కార్యదర్శులు అందరికీ వినతి పత్రంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలసాలెం మండలం 12 గ్రామ పంచాయితీల సినియర్ మేట్స్ పాల్గొనడం జరిగింది.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ చందమల్ల జయ బాబుపై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఆయన రాజీనామా చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు సోమవారం ప్రెసిడెంట్ ఆఫీసర్, హుజూర్‌నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన 11వ వార్డు కౌన్సిలర్ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా ఐదో వార్డు కౌన్సిలర్ సరిత సైదిరెడ్డి ఎన్నికైనట్లు ఆర్డివో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఎయిమ్స్ ఆసుపత్రిలో స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పించాలి

## తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్

బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్టర్ దగ్గర పని చేసే పారిశుద్ధ కార్మికలు,స్లీపర్,వాచ్‌మెన్‌ల ఉద్యోగాలను స్థానికులకే కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ అన్నారు.సోమవారం యాదాద్రిభునగిరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.అనంతరం పంజాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో మంది రైతులు ఎయిమ్స్ ఆసుపత్రి కోసం దాదాపు 200 ఎకరాల భూమిని కోల్పోయ్యారని తెలిపారు.స్థానికంగా ఉన్న చాల మంది నిరుద్యోగులుగా ఉన్నారని,కుటుంబాన్ని పోషించడానికి హైదరాబాద్,ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.అలాంటి వారందనికి ఆసుపత్రిలో ఉచితంగా ఉద్యోగం కల్పించాలని కోరారు.అంతే కాకుండా నార్త్ ఇండియన్ కాంట్రాక్టర్లు కార్మికుల దగ్గర నుండి కొని లక్షల రూపాయలు చాటుగా తీసుకొని ఉద్యోగాలు అమ్ముకుంటున్నారన ఆరోపనాలు వినిపిస్తున్నాయని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరుణ్‌కుమార్, ఎండి షరీఫ్, రాకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మణికంఠ వే బ్రిడ్జి ప్రారంభం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలోని సాగర్ హైవే పై మణికంఠ వే బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రేటర్ అనంతుల నాగరాజు, కుటుంబ సభ్యులు, తల్లి శంకరమ్మ, బంధువులు కొప్పుల పద్మ లింగం, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాటకొండ రుద్ర మదేవి నరేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కురుమేడు గ్రామానికి చెందిన చిక్కకొండ సాయిరాం, మాజీ జెడ్పిటిసి హరినాయక్, ఉప్పు శ్రీశైలం, ఉప్పు శేఖర్, రామకృష్ణ, కేతావత్ కిషన్, శీను, ఇస్లావత్ గోవర్ధన్, క్రాంతి రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు అధికారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జామ మసీదు సదర్ ఎండి. రషీద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, రిజర్వాయర్ రసీదు, రాజేష్, మాజీ ఎంపిటిసి మస్గర్ అలి బెగ్, మద్దెల కృష్ణ, రహీం, కే.శ్రీను, పాలకుర్ల కృష్ణ, దయాకర్, ఇమ్రాన్, నయీమ్ బాబా, బాబా, మదార్, పి.శివ, కే.జంగయ్య, అన్వర్ తదితరులు ఉన్నారు. పిఆర్‌టియు చింతపల్లి మండల అధ్యక్షుడు వోలీ సుధీర్ కుమార్, అన్వర్ సార్, రిపోర్టర్లు పోలా అశోక్, ప్రవీణ్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న ఈద్గా వద్ద ఎంపీపీ నిధులచే బోర్ వేయించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.

# ఘనంగా మహేష్ పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ దంపతులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : కురుమేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు ఇంద్రకంటి మహేష్ 24వ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రము కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం దంపతులు, మహేష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఆలేరు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆటో కార్మికులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి కొండపైకి ఆటోలు ఎక్కించిన దేవుడు ఆలేరు ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న గారికి పాదాభివందనాలు తెలియజేస్తూ సోమవారం మా 300 వందల ఆటో కుటుంబాలని ఆదుకున్న దేవుడు భీర్ల ఐలన్నకి యాదగిరిగుట్ట బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, భరత్ గౌడ్, సలాం, అధ్యక్షులు గడ్డమీది దేవేందర్ మొగులయ్య, కొమ్మ గాని సత్యం, బాలరాజు, శ్యామ్, స్వామి కోల వెంకటేష్ గౌడ్, చాంద్ పాషా, మైస గౌడ్, సంతోష్, రాజేష్, రాము, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ రమేష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం యాదగిరిగుట్ట నల్ల పోచమ్మ వాడలో గుడ్ల సాయికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం సీసీ టి.వి.షాపుని ప్రారంభించిన యాదగిరిగుట్ట సిఐ రమేష్ మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు చాలా ముఖ్యమైనవని సిసి కెమెరాలు ఉండటం వల్ల ఎక్కడైనా దొంగలు పడిన లేదా ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ప్రజలకు న్యాయం చేయడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని వారు అన్నారు. అనంతరం షాప్ ఓపెనింగ్‌కు విచ్చేసిన సీఐ గారికి మరియు ప్రజాప్రతినిధులకు షాప్ యజమాని శాలువా కప్పి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్కేర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, సీసా కృష్ణ, మంద శంకర్, బూడిద శ్రీహరి, బంగారపు బిక్షపతి గౌడ్. గుడ్ల నరేష్ కుమార్. సయ్యద్ మహమూద్, గుండ్లపల్లి ముత్యాలు, బూడిద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల పంచాయతీ అధికారి బదిలీ

మునుగోడు, మేజర్‌న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో పనిచేస్తున్న మండల పంచాయతీ అధికారులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా మునుగోడు మండల పంచాయతీ అధికారి కే.సుమలత రెడ్డి మునుగోడు నుండి కనగల్‌కు బదిలీ అయ్యారు. ప్రస్తుత ఆమె స్థానంలో చండూరు నుండి కే.స్వరూప రాణి వస్తున్నట్లు సమాచారం.

# యాదాద్రి మెడికల్ కాలేజీ ఎక్కడికి వెళ్ళదు

## - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదిగిరి గుట్టలో ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వ మెడి కల్ కాలేజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తీసుకు వెళుందని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రకటనలు నిజం కాదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి, ప్రజల మద్దతు లేని మాజీ ఎమ్మెల్యేలు ప్రజలను గందర గోలపరిచేందుకు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిని మరిచి సొంత ఆస్తులు పోగేసుకున్న నాయకులు పూటకో పార్టీ మార్చిన నాయకులు చెప్పే మాట లు ప్రజలు విశ్వసించవద్దన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నేను నా నెల జీతాన్ని కూడా ప్రజలకే ఇస్తున్నానని నియోజవర్గ అభివృద్ధి నా ప్రధానంగా పని చేస్తానన్నారూ ఆధారం లేని ప్రకటనలు చేసే నాయకులు, ఆ పార్టీ కార్యకర్తలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారి నాయకులకు జ్ఞానోదయం చేయాలన్నారు. ఈ పాలన కెసిఆర్ పాలన కాదని ప్రజాపాలన్నారు. అబద్దాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే బిఅరెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వరని అన్నారు.

# ఉద్యోగులు విధి నిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి

## ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

## బదిలపై వెళ్తున్న ఎంపిడిఓ ఏఇ పీఆర్‌లకు ఘనంగా వీడ్కోలు సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉద్యోగులు విధి నిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ మందిరంలో బదిలీ పై వెళ్తున్న ఎంపిడిఓ అర్.భాస్కర్, పిఆర్ ఏఇ రామకృష్ణలకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయుటలో మండలంలో వారు చేసిన కృషిని కొనియాడారు. విధుల పట్ల అంకిత భావంతో పని చేసిన ఉద్యోగుల సేవలు స్థాయిలో నిలిచిపోతాయన్నారు. మండలంలో ఎంపీడీవో అర్.భాస్కర్, పిఆర్ ఏఈ రామకృష్ణలు ఉద్యోగుల పట్ల స్నేహపూరితంగా అందరితో కలిసి మెలిసి ఉండేవారన్నారు. మండల, జిల్లా రాష్ట్రం స్థాయిలో వారు ఎక్కడ పనిచేసిన గుర్తుండిపోయే విధులను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారిణి కుంభం సుమలత రెడ్డి కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయభాస్కర్,సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణ రెడ్డి, ఈజిఏస్ ఏపీఓ కె.శ్రీనయ్య పంచాయతి కార్యదర్శులు వెంకటేశ్వర్లు, జానకిరాములు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సైదులు శ్రీనివాస్, లింగ స్వామీ, మానస శ్వేత, సునీత, సంగీత, వేణు, తిరుమలేశ్, వెంకటేష్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీలో మున్నూరు కాపు నూతనంగా కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాలియా మండల పరిధిలోని అన్ని గ్రామాలకు మున్నూరు కాపు కులస్తులకు ఆహ్వానించడం జరిగినది. అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు గోపిశెట్టి నరసింహా, ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేష్, కోశాధికారి సుగురు నారాయణ, ఉపాధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు, ఎడ్ల సోమయ్య లోకసాని పాండుకార్యదర్శి బండి సైదులు, కార్యనిర్వాహక కార్యదర్శి లోకసాని శ్రీనివాస్, ప్రచార కార్యదర్శ గోపిశెట్టి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా ఎస్ఐగా సతీష్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా నూతన ఎస్సైగా దేవిరెడ్డి సతీష్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శోభన్ బాబు దేవరకొండకు బదిలీ పై వెళ్లారు. నల్లగొండ విఆర్‌లో ఉన్న సతీష్ రెడ్డి హాలియా పోలీస్ స్టేషన్‌లో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మండల పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

గుండాల, మేజర్‌న్యూస్ః మన తెలంగాణ గుండాల భారత ప్రభుత్వం ఆదేశానుసారంగా జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత మహోత్సవాల్లో బాగంగా పెండింగ్లో ఉన్న చలాన్‌లు చెల్లించాలి ఆర్డిఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి గంటా రవీందర్ అన్నారు. ఇందులో భాగంగా ప్రతి యజమాని ప్రభుత్వ సబ్సిడీని వినియోగించుకొని పెండింగ్లో ఉన్న చలానాలు మీ మీ ప్రాంతాల్లో ఉన్న మీ సేవల ద్వారా చెల్లించుకోవాలని అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న యువత రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మరణిస్తున్నారని రోడ్డు నిబంధన పాటించి ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి తన ప్రాణాలతో పాటు ఎదురుగా వచ్చే వాహనదారుడి యొక్క ప్రాణాలు కూడా కాపాడాలని అన్నారు. హెల్మెట్ ధరించని వారు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాల ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడమే కాకుండా గాయాల పాలవుతూ క్షతగాత్రులు అవుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువ రక్తదాన శిబిరాల ద్వారా తమ రక్తాన్ని దానం చేసి ఎదుటి వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు. 18 సంత్సరాల లోపు పిల్లలు వాహనాలు నడిపినట్లయితే బండి ఇచ్చిన తల్లిదండ్రులు, ఆ వాహనం యొక్క వాహన దారుడు తోలుతున్న పిల్లలపై కేసు నమోదు చేసి ఒకవేళ వారు ఏదైనా యాక్సిడెంట్ చేస్తే కుటుంబ సభ్యులే బాధ్యులవుతారని అన్నారు. రోడ్డు భద్రతతా నిబంధన పాటించి ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండాలని ఆయన అన్నారు.



### ఈనెల16న జరిగే దేశ వ్యాప్త

# కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



నూతనకల్, మేజర్‌న్యూస్ : జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల నాయకత్వంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై, మతతత్వ ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయాలంటూ మండల కేంద్రంతో పాటు చిల్పకుంట్ల గ్రామంలో సోమవారం బైక్ ర్యాలీలను సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్)ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పలు నినాదాలు చేశారు.అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో వ్యవసాయ రంగం, కార్మిక రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ఈ కాలంలో లక్ష మందికి పైగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లకింపుర్ కేరిలో నాలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు బాధ్యుడైన కేంద్ర మంత్రి పై నేటి వరకు చర్యలు తీసుకోకుండా తన క్యాబినెట్‌లో కొనసాగించడం అన్యాయం అన్నారు. దేశ జనాభా 142 కోట్లు ఉంటే నేటి దేశ అప్పు 165 లక్షల కోట్లు పెరిగిందని ఈ తొమ్మిదేళ్ల కాలంలో 110 లక్షల కోట్లు అయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య,సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,మున్న అశోక్, ముప్పని సుదర్శన్ రెడ్డి, దగ్గుల మల్లయ్య,ముండ్ల మల్లయ్య, బాణాల వెంకట్ రెడ్డి, చీమల సోమయ్య, బిక్కి రవి, పులుసు క్రాంతి, మణికుమార్, నాగమల్లు, రాజు, మహీందర్,తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల,



రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ పిలుపు నిచ్చారు. సోమవారం రోజున, సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో తుర్కపల్లిలో "పోస్టర్ ను" ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలో భాగంగా ప్రతి సంవత్సరము బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలను రెండు సార్ల ఫోటోలు తీయాలని, డ్రోన్ కెమెరాలు వాడాలని, ఆధార్ అనుసందానం ఉంటేనే కూలీలకు డబ్బులు చెల్లించాలి మోడీ ప్రభుత్వము జీవోలు తీసుకురావడం చాలా దారణమని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం పని ప్రదేశాల్లో మౌళిక వసతులు ఎత్తివేసిందని, వారం వారం బిల్లులు చెల్లించడం లేదని దీనితో ఉపాధి హామీ కూలీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించి, సంవత్సరానికి 200 రోజుల పని దినారలు కల్పించి, రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టి ఆహార వస్తువులు నిత్య అవసరాలపై జిఎస్టి ఉపసంహరించుకొని పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్ లపై కేంద్ర ఎక్సైజ్ సుంకం తగ్గించాలని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరించాలని రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు అందించాలని ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనము 26 వేల రూపాయలతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడులను రద్దు కోసం, 2022 విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి కల్పించాలని డిమాండ్స్‌తో ఈ నెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెలో అన్ని వర్గా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తోటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అద్యక్షులు తలారి మాతయ్య, సిఐటియు నాయకులు గడ్డమీద నరసింహ, ఎం రాజు, సంతోష్ గౌడ్, శ్రీనివాస్,శ్రీశైలం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు



నిరసిస్తూ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోనీ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏఐటియుసి నాయకులతో కలిసి సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలనలో దేశంలో కార్మిక, రైతు, సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలు చేయలేదని అన్నారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. మోడీ పాలనలో జరిగిన రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వలన జరుగుతున్న నష్టంపై ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు, రైతులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు బెల్లం శివయ్య, దుబ్బ వెంకన్న, భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఈద యాదయ్య, ఇతర రంగాల కార్మిక నాయకులు దొమ్మటి గిరి, బోల్లు సైదులు, గొడ్డటి శ్రీశైలం, మద్ది అంజయ్య పాల్గొన్నారు.

# బస్వాపురంలో మద్యం విక్రయాలు బంద్ చేయాలి

### - యువజన సంఘాల నాయకులు



భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని బస్వాపురం గ్రామములో మద్యం విక్రయాలను పూర్తిగా నిర్ములించాలని కోరుతు యువజన సంఘాల నాయుకుల ఆద్వర్యంలో సోమవారం స్దానిక ఎంఆర్‌వో,ఎక్సైజ్ అధికారులకు మరియు భువనగిరి రూరల్ ఎస్సైకి వినతి పత్రాలను ఇచ్చారు.ఈ సందర్బంగా తమ గ్రామములో మద్యం అమ్ముతున్న వారికి గ్రామ పంచాయితి ద్వార తీర్మానం చేసి వివరించడం జరిగినది. అయిన నేటికి ఒక వారం అయిన వారి నుండి ఎలాంటి స్పందన రావడంలేదని తెల్పారు. బెల్ట్ షాపులతో పేద, మధ్య తరగతి కుటుంబాలు వీది పాలౌతున్నాయని అరోపించారు.ఇకనైన అధికారులు స్పందించి బెల్టు షాపులపై దాడులు నిర్వహించి,ఊరిలో బెల్టు షాపులు లేకుండ చేయాలని కోరారు.లేనిచో రాబోయో రోజులలో గ్రామ ప్రజలతో కలసి వీది పోరాటాలను పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో వెంకటేశం, కస్తూరి పాండు, తిరుపతి, రాసాల నరసింహ, అనిల్ కుమార్, మహేష్, అన్నంపట్ల బాలస్వామి, చందు, జహంగీర్, కిరణ్, నరేష్ తిదతరులు పాల్గోన్నారు.

సూర్య



# ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



దేవరకొండ, మేజర్‌న్యూస్‌: కృష్ణా నది ప్రాజెక్టులు, నదీ జలాల హక్కుల పరిరక్షణకై బీఆర్‌ఎస్‌ పార్టీ ఆధ్వర్యంలో మన నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్‌ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమవత్‌ రవీంద్ర కుమార్‌ పిలుపు మేరకు నే డు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న 'ఛలో నల్లగొండ' భారీ బహిరంగ సభకు మన దేవరకొండ మండల, పట్టణంలో బీఆర్‌ఎస్‌ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచుల, ఎంపిటిసిలు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు, బిఆర్‌ఎస్‌ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో "భారీ బహిరంగ సభను" విజయవంతం బిఆర్‌ఎస్‌ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్‌ గౌడ్‌ ఒక ప్రకటనలో తెలిపారు.



***నేరేడుచర్ల రూరల్‌ :*** కేంద్ర పరిధి నుంచి శ్రీశైలం నాగార్జున సాగర్‌ ప్రాజెక్టులు కాపాడుకునేందుకు కెఆర్‌ఎంబి పై వాస్తవాలు వివరించేందుకు తెలంగాణ రాష్ట్ర హక్కులు సాధించడమే లక్ష్యంగా ఈ నెల కెసిఆర్‌ అధ్యక్షతన జరిగే ఛలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని డిసిసిబి డైరెక్టర్‌ దొండపాటి అప్పిరెడ్డి కోరారు. సోమవారం నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జు సాగర్‌ ప్రాజెక్టుల నిర్వహణను రాష్ట్రంలోని కాంగ్రెస్‌ ప్రభుత్వం కెఆర్‌ఎంబి కి అప్పజెప్పడంతో నల్లగొండ జిల్లా ప్రజలకు, రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మాజీ శాసన సభ్యులు శానంపూడి సైదిరరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సభను వియజవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొణతం లచ్చిరెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, సులువ యాదగిరి, వజరపు శేఖర్‌, ఇంజమూరి రాములు, ఇంజమూరి రాజేష్‌, గంట సైదులు, కొణతం చిన్న సత్యనారాయణ రెడ్డి, చంద్రయ్య, హుస్సేన్‌, కైరున్‌, భరత్‌, బుడిగె చంద్రయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** కృష్ణాజలాల్లో వాటా హక్కుల పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో



నల్లగొండలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని యాదాద్రి జిల్లా ఇన్చార్జి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ పిలుపునిచ్చారు.వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ కమిటీ ఆవరణలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు కాంగ్రెస్‌ ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని కృష్ణా బోర్డు బాధ్యతలను రాష్ట్రంలోని కాంగ్రెస్‌ ప్రభుత్వం కేంద్రానికి అప్పగించడం సరైంది కాదన్నారు. కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనంతో ఉమ్మడి నల్గొండ రంగారెడ్డి పాలమూరు జిల్లాలు సాగు తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 ఏళ్లలో సాగునీరు తాగునీరుతో పాటు నాణ్యమైన విద్యుత్‌ అందించామని తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కాంగ్రెస్‌ ప్రభుత్వం వచ్చి కష్టాలు తెస్తుందన్నారు. నల్లగొండ జిల్లా సభ విజయవంతంపై సోమవారం బీఆర్‌ఎస్‌ నాయకులతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ పాల్గొనే సభ విజయవంతాన్ని పార్టీ శ్రేణులు అంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్‌ జిల్లా బీఆర్‌ఎస్‌ పార్టీ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, బీఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్‌ రెడ్డి, పడమటి మమతా నరేందర్‌ రెడ్డి, పిఎసిఎస్‌ చైర్మన్‌ సురకంటి వెంకట్‌ రెడ్డి, గూడూరు శివశాంత్‌ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, చెరుకు శివయ్య గౌడ్‌, కీసర్ల సత్తిరెడ్డి, అయిటిపాముల రవి, మామిళ్ళ రత్నయ్య, సత్యనారాయణ స్వామి పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్‌ : సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్‌ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్‌ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్‌ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్‌ టాపర్‌ కావడంతో అన్నయ్యలు సపోర్ట్‌ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్‌ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్‌ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్‌ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్‌ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదివిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్‌ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్‌ వర్క్‌ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్‌ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్‌ టీచింగ్‌. దాంతో ఇక టీచింగ్‌ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్‌ టీచర్‌, బెస్ట్‌ టీచర్‌ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్‌ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్‌ హాస్టల్‌ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్‌ సమస్యపై, సేవ్‌ గర్ల్‌ చైల్డ్‌ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్‌ స్టడీ సెంటర్‌ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్‌, సోషల్‌ కౌన్సెలింగ్‌ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్‌ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్‌ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్‌' అనే సోషల్‌ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్‌ బేబీస్‌. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్‌ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్‌ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్‌. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్‌ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్‌ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్‌ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్‌ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్‌ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్‌ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్‌ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్‌. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్‌ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్‌ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది.

# బిఆర్ఎస్ పోరాటంతోనే కృష్ణా జలాలపై కాంగ్రెస్ తీర్మానం

## మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేటి సభకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా హాజరవుతారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనం వల్లే, కృష్ణా నది ప్రాజెక్టుల హక్కులను కోల్పోయామని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. క్రిష్ణా నది పై అన్న ప్రాజెక్టుల సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు రేపు నల్లగొండ లో బిఆర్ఎస్ తలపెట్టిన ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ స్థలిని మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాధరి కిషోర్ కుమార్, జీవన్ రెడ్డి, రవీంద్ర కుమార్, చిరుమర్తి లింగయ్యతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో కలసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా. మాట్లాడిన ఆయన ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా హాజరవుతారని అన్నారు. కేసీఆర్ సభ కొసం క్రిష్ణా పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు ఆత్రుత గా ఎదురు చూస్తున్నారని అన్నారు. సభ కు లక్షలాదిగా తరలిరావడం కోసం స్వచ్ఛందంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదనీ ప్రశ్నించారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే మేమే తరిమామని అన్నారు. కృష్ణా జలాల వివాదం అనేది తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్యగా అభివర్ణించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్ననాల్లు కృష్ణానదీ ప్రాజెక్టులు మా కంట్రోల్‌లోనే ఉన్నాయనీ పేర్కొన్నారు. కృష్ణా జాలల హక్కులను కేఆర్ఎంబీకి అప్పజెప్పడాన్ని ఏపి ప్రభుత్వం ఒప్పుకున్నా. అప్పటి బీఆర్ఎస్ సర్కార్ ఒప్పుకోలేదన్నారు.కాంగ్రెస్ నేతలు ఏపి నేతలకు ఏజెంట్‌లుగా మారారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలు తెలంగాణ ద్రోహులుగా మారారని పేర్కొన్నారు. కృష్ణ జలాల హక్కు విషయంలో కేంద్రం పై పోరాడాల్సింది పోయి కాంగ్రెస్ నేతలు మాపై ఎదురుదాడి చేయడం దురదృష్టకరం అన్నారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందని అన్నారు.కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది అన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి నీటి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి తలెత్తింది అన్నారు.

# హాస్టల్ మెస్ చార్జీలు విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ గత 14 నెలలుగా పెండింగ్‌లో హాస్టల్ మెస్ ఛార్జీలు విడుదల కాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా మెజార్టీలు పెంచాలని మెస్ బకాయిల విడుదల చేయాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు 3500 కోట్లు బకాయిలు విడుదల చేయాలని ఫీజు బకాయిలు విడుదల కాకపోవడం వలన బహుజన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కావడం జరుగుతుంది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, అల్లం పెల్లి కొండన్న, శంకర్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన వరం

## సర్పంచ్‌లకు ఎంపీపీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన వరం అని నడిగూడేం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు.సోమవారం నడిగూడేం మండల పరిషత్ కార్యాలయం లో పదవి కాలం విజయ వంతంగా పూర్తి చేసిన సర్పంచ్ ల
ను ఘనంగా సన్మానించి మాట్లా
డారు.సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి చేసిన కృషిని ప్ర
శంసించారు.ఈకార్యక్రమం లో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు పాలడుగు ప్రసాద్,ఎంపీటీసీ లు గుండు శ్రీనివాస్,గార్లపాతి మాల
తి శ్రీనివాస్ రెడ్డి, గార్లపాటిరమాదేవి రామి రెడ్డి,గోలి సునీత వెంకటేశ్వర్లు,పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి,దేవబత్తిని రమేష్ ప్రసాద్,సర్పంచ్ లు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా కర్ణ ఫౌండేషన్




కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : సేవే లక్ష్యంగా కర్ణ ఫౌండేషన్ పనిచేస్తుందని వ్యవస్థాపకులు ఇమ్మడి అంత చక్రవర్తి, డాక్టర్ భరత్ చంద్ర, భరత్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక ఐఏఎస్ ప్రకాష్ రావు కాలనీలో కర్ణ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తమ ఫౌండేషన్ ద్వారా అవసరమైన వారికి ఉచితంగా అల్పాహారం అందిస్తామన్నారు. ఓరుగంటి నిఖిల్, చల్లా అఖిల్, నవీన్, వంగవీటి ప్రశాంత్, భరత్, షారూఖ్, ఆదిత్య, నాగరాజు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ అరుణ పై దాడిని ఖండించిన ఇరుకుల్ల రామకృష్ణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : అచ్చంపేట మార్కెట్ కమిటి చైర్మన్ అరుణపై జరిగిన దాడిని ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాటలాడుతు సమాజంలో అన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యలు కూడ రాజకీయాలలో ఉండాలని అందుకు తమకు కూడ పూర్తి హక్కు ఉన్నదని తెల్పారు.తుకాలలో మోసాలు జరిగితే,చైర్మన్‌కు గాని వైస్ చైర్మన్‌కు గాని రైతులు ఫీర్యాదులు చేయాలని కాని దాడులు చేయడం సమంజసం కాదని తెల్పారు.ఇప్పటి వరకు అచ్చంపేట మార్కెట్ లో దాడులు జరగలేదని,కాని ఒక వైశ్యరాలుపై జరిగిన దాడిని యవత్ సమాజం ఖండించాలని డిమాండ్ చేసారు.మరోక సారి ఇలాంటి దాడులు జరగకుండ వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవలని కోరారు.వారిని శిక్షించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజావాణీ ధరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## - ఆదనపు కలెక్టర్ భాస్కరరావు



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ః ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి వస్తున్న ధరఖాస్తులను సంబందిత అధికారులు సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బాస్కర రావు, స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ప్రజావాణీ కార్యక్రమములో ప్రజల నుండి సుమారుగా 34 ధరఖాస్తులు వచ్చాయి.అందులో రెవెన్యూ-24, జిల్లా పంచాయితి అధికారి-5,జిల్లా ఉపాధి కల్పన-2, మున్సిపాలిటి, రోడ్లు, భవనాల, సాంఘీక సంక్షేమ శాఖ ఒక్కొక్కోటి చోప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా అధికారులు పాల్గోన్నారు.

# ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## - ఎండీ ఇమ్రాన్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఎన్‌ఎచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఈనెల 16వ తేదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ డిఎం మరియు ఎచ్‌ఓ అధికారికి వినతి పత్రంను ఇచ్చిన ఎన్‌ఎచ్‌ఎం ఉద్యోగులు ఆనంతరం ఎండీ ఇమ్రాన్ మాటలాడుతు వీరిని రెగ్యులర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు.సమాన పనికి సమాన వేతనాలను చెల్లించాలని,వీరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని,ఈనెల 16వ తేదిన జరుగు సమ్మేను విజయవంతం చేయాలని కోరారు.ఆనంతరం డిఎం అండ్ ఎచ్‌ఓ చేతుల మీదగా క్యాలెండర్‌ను విడుదల చేసారు.ఈ కార్యక్రమములో డాక్టర్ శిల్పిని,ప్రోగ్రాం ఆఫీసర్ సుమంత్ కళ్యాణ్,ఏఎన్‌ఓ జమాల్ షరీప్,సామల శోభన్ బాబు,వినోద్ కుమార్,దుర్గా,సరిత,సౌజన్య తదితరులు పాల్గోన్నారు.

# నీటి ఎద్దడిని తీర్చండి

## పదవ వార్డు ప్రజల విన్నపం

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నందుగల పదో వార్డు నందు బోర్లన్ని ఎండిపోయి నీటి ఎద్దడి ఏర్పడిందని, నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని పదవ వార్డు ప్రజలు ఆవేదనను వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్ పదో వార్డు నందు గ్రామపంచాయితీ పైపులైను ఉన్నను అది పనిచేయడం లేదని దానిని వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేపించి నీటి ఎద్దడిని తీర్చాలని కార్యదర్శికి రాత పూర్వకంగా విన్న వించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి వాద్యాసాగర్ రెడ్డి, సవి శేఖర్, మస్తాన్, రాపోలు రవి, దామెర్ల ఆంజనేయులు, ఉప్పతల్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రదాని మోడీ ప్రజా వ్యతిరేఖ పాలనను వ్యతిరేఖించండి

### – కొండమడుగు నర్సింహ్మా



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఈనెల 16వ తేదిన గ్రామీణ డంద్, సమ్మెను విజయ వంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మండల పరిదిలోని ఆనాజీపురం గ్రామములో గోడ పత్రికను విడుదల చేసి మాటలాడుతు దేశంలో బిజెపి ప్రదాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేఖ పాలనను కార్మికులు వ్యతిరేఖించాలని, అందుకు నిరసనగా ఈనెల 16వ తేదిన గ్రామీణ బంద్,సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఉపాధి హమీ పథకంలో భాగంగా కూలీలు చేస్తున్న సమయంలో కూలీలను రెండు సార్లు ఫోటోలను తీయడం,డ్రోన్ కెమెరాలతో పని చేయాలని, ఆధారు అనుసంధానం ఉంటేనే బిల్లులు చెల్లించాలని జీవోలు తీసుకురావడం సరైన విధానం కాదని అన్నారు. పని చేస్తున్న ప్రదేశాలో మౌళిక వసతులను కల్పించాలని, సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రజా పంపిణి వ్యవస్దను విస్తరింప చేయాలని అందులో ప్రజలకు 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు ఎదునూరి మల్లేశం, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, ఏదునూరి ప్రేమలత, నాయకులు వెంకటేష్, పరమేష్, బాలయ్య తదితరులఉపాల్గోన్నారు.

## ఘనంగా నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజు జన్మదిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,అభిమానులు బాణసంచా కాల్చి,కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమన పల్లి సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నార బోయిన రవి ముదిరాజ్ రాబోయే రోజుల్లో పెద్ద పదవులు చెప్పట్టి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి, చోల్లేడు ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, జంగిలి నాగరాజు, బీసం విజయ్ కుమార్, బండారు మల్లేశం, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, సాగర్ల లింగస్వామి, జెట్టి గణేష్, కుంభం చెన్నారెడ్డి, మాధగోని దేవలోకం, మాల మహానాడు మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి, జక్కలి మల్లేష్, జీడిమెట్ల ధర్మయ్య, జడిగం సతీష్, మాజీ వార్డు సభ్యులు ఏనుగుల రాజు, జిట్టగోని సైదులు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాలకూరి మహేష్, రేవెల్లి సైదులు, యాదగిరి, బొల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి



చిలుకూరు, మేజర్‌న్యూస్ ః శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని చిలుకూరు ఎస్సై ఎస్. రాంబాబు అన్నారు. సోమవారం నూతన ఎస్ఐగా చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరూ సాయ సహకారాలు అందించాలని, మండలంలోని 17 గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు, జాతరలు, శుభకార్యాలు వంటి కార్యక్రమాలు పోలీసుల అనుమతితో నడుచుకోవాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా నడుచు కుంటే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 27,72,618.

## నేడు జరిగే బీఆర్ఎస్ సభను అడ్డుకుందాం

### డిసిసి అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః బీఆర్ఎస్ పార్టీ నేడు నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని జిల్లా పార్టీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం పార్టీ కార్యకర్త కార్యాలయంలో మిర్యాలగూడ రాజీవ్ భవన్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా తొమ్మిది సంవత్సరాలు కాలం గడిపి ఈ రోజున కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మరి కృష్ణా నది జలాలపై గత ప్రభుత్వం ఉన్నప్పుడే పక్క రాష్ట్రాన్ని కట్టబెట్టి ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు గ్యారెంటీలు కూడా 100 రోజుల్లో పూర్తి చేస్తానికి కాంగ్రెస్ పార్టీ క ట్టుబడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం పాటుపడుతుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందని ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి రెండు పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాగే ప్రవర్తిస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామాల్లో ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, తమ్ముడుబోయిన అర్జున్, పైడిమర్రి నరసింహ రావు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీని కోడంగల్‌కు తరలించడాని వ్యతిరేఖిస్తున్న బీఆర్ఎస్ నిరసన



భువనగిరి మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మెడికల్ కాలేజీని కేటాయిస్తే,నేడు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సోంత నియోజక వర్గం అయిన కోడంగల్‌కు తరలించుకుపోతుడడంనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో కాంగ్రేస్ ప్రభుత్వానికి నిరసన తెల్పి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బోమ్మను దగ్దం చేసినారు. ఈ సందర్బంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాటలాడుతు మా జీల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీని మా జిల్లాకే కేటాయించాలని లేని పక్షంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో పార్టీ సీనియర్ నాయకుల,కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ఆదేశాలతో కరెంట్ స్తంబాల వైర్ల మార్పు

### – ప్రమోద్ కుమార్



భువనగిరి, మేజర్ న్యూస్ ః భువనగిరి పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీ పచ్చలకట్ట దేవాలయం దారిలో కలెక్ట్ స్తంబాలు, కరెంట్ వైర్లు ప్రమాదకరంగా ఉండడంతో ఇటివల పశువుల మరణానికి కారణం కావడంతో, విషయంను స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు పోవడం జరిగినది అని భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ తెల్పారు. వెంటనే స్పందించి సంబందిత అధికారులకు తెల్పి,సరిచేయాలని ఆదేశించడంతో విద్యుత్ అదికారులు సోమవారం సరిచేయుతున్న సమయంలో ప్రమోద్ కుమార్ దగ్గరుండి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో యువజన కాంగ్రేస్ అసేంబ్లీ అధ్యక్షులు కొల్లూరి రాజు,దేవరకొండ నరసింహ చారి,ఆలయ ప్రదాన ఆర్చకులు నాగరాజు,ఆలయ భక్తులు మాయ ప్రభు,రవి, తదితరులు పాల్గోన్నారు.

## కోదాడ రూరల్ ఎస్సైగా అనిల్ రెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ రూరల్ ఎస్సైగా అనిల్ రెడ్డి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ అనంతగిరి నుంచి కోదాడ రూరల్‌కు వచ్చినట్లు వివరించారు. గ్రామాల్లో ప్రజలు శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.